నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 19 నవంబర్ 2023 | పేజీలు 8



## తుంగభద్ర నదిలో ముసళ్లు

- నాగలదిన్నె వంతెన దగ్గర కనిపించిన ముసలి
- కూలిన వంతెన స్లాబులో జీవనం

**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్ :**
తుంగభద్ర నదిలో ముసళ్లు కనిపిస్తున్నాయి. 2009 వరదల్లో కూలిపోయిన నాగలదిన్నె వంతెన స్లాబుల్లో జీవనం ఏర్పాటు చేసుకున్నట్లు జాలర్లు గుర్తిస్తున్నారు. ఆ ప్రాంతంలో దాదాపు 10 నుండి 20ముసళ్లు ఉన్నట్లు సమాచారం. నాగలదిన్నె వంతెన పై నడుచుకుంటూ వెళుతున్న యువకులకు శనివారం ఉదయం ముసలి కనిపించింది. ఈ చిత్రం ఆలా బంధించారు. నది అవతల ఒకటి నుండి ఇవతల ఒకటి వరకు పాత వంతెన స్లాబులు అన్ని పడిపోయి ఉన్నాయి. వాటి రంధ్రాల్లో ముసలు జీవనం చేస్తున్నట్లు చేపల వేటకు వెళ్లేవారు గుర్తించారు. ఇప్పటికే ఇలా ఆ ప్రాంతంలో ముసళ్లు ప్రజలకు కనిపిస్తూ ఉన్నాయి. ప్రస్తుతం తుంగభద్ర నది ఒక మాదిరిగా ప్రవహిస్తూనే ఉంది. అంత నీటిలో కూడా ముసళ్లు నీళ్లపై సంచారం చేస్తున్న విషయం ఆందోళన మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

### జీడీపీలో 2 టీఎంసీల నీటిని

## నిల్వ చేయబోతున్నాం

- జలజీవన్ మిషన్ కింద పనుల నిర్వహణకు నిధుల కొరత లేదు
- కరువు మండలాలుగా ప్రకటించలేదని ఆందోళన వద్దు
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
గాజులదిన్నె ప్రాజెక్టుకు ఎల్లెల్సీ నుంచి నీరు తీసుకుంటున్నామని, ఈ ప్రాజెక్టులో 2టీఎంసీల నీటిని నిల్వ చేయబోతున్నామని రాష్ట్ర ఆర్థి శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా– పారిశుధ్యం, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ అంశాలపై మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

### ఇల కైలాసంలో

## కార్తీక శోభ..





- శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీక రద్దీ
- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- కిక్కిరిసిన ఆలయ క్యూలైన్లు
- ఆలయ ప్రాంగణంలో మార్మోగిన శివనామస్మరణ
- ఆది,సోమవారాల్లో స్వామివారి అలంకార దర్శనం
- ప్రతి సోమవారం లక్ష దీపోత్సవం, పుష్కరణి హారతి
- మల్లన్న భక్తులకు తప్పని వసతి కష్టాలు

2లో



స్పోర్ట్స్‌కిట్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

### ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని

## విజయవంతంగా నిర్వహించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:**
ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.సృజన జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సీఈవో రమణను ఆదేశించారు. శనివారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లాకు చేరుకున్న ఆంధ్ర స్పోర్ట్స్ కిట్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎన్ని కిట్లు వచ్చాయి, ఒక కిట్స్‌లో ఉండాల్సిన ఐటమ్స్ అన్ని మిగతా 2లో

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు

## సీఎం పెద్దపీట

- జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ సుభిక్షం : ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :**
ఎస్సీ, ఎస్టీ బీసీమైనార్టీ సామాజీక వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం పత్తికొండలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సామాజిక సాధికారిక బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రజలకు వివరించేందుకు చేపట్టిన బస్సు యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుండి పత్తికొండ ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మంత్రులు అంజాద్‌బాష, ఉషాశ్రీ, చరణ్, గుమ్మనూరు జయరాం, ఆదిమూలపు సురేష్, కర్నూలు మేయర్ బి.వై రామయ్య, ఎంపి సంజీవ్ కుమార్, మాజీ ఎంపి బుట్టారేణుక, ఎమ్మెల్సీలు మధుసుదన్, రమేష్ యాదవ్, తదితర నేతలు బస్సుపై ప్రదర్శనగా, గుత్తి సర్కిల్ వరకు భారీర్యాలీతో వచ్చారు. వైసీపీ కార్యకర్తలు బాణసంచ పేల్చుతూ, బస్సు యాత్రకు స్వాగతం పలికారు. అణగారిన వర్గాలకు అభివృద్ధి, సహకారం, అందించే నేత దేశంలో ఎవరైనా ఉన్నారంటే సీఎం జగన్ అని మంత్రులు పేర్కొన్నారు. 2024లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జగనన్న పాలనలో ప్రజలందరూ సుభీక్షంగా ఉన్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సూర్య



## తుంగభద్ర నదిలో ముసళ్లు

(మొదటిపేజీ తరువాయి)

కలిగిస్తుంది. నదిలో స్నానం ఆచరించడానికి వెళ్లాలన్న భయం గుప్పెట్లో ప్రజలు ఉన్నారు. విషయం తెలుసుకున్న అధికారులు ముసలి ఉన్న సంగతి గ్రహించి అప్రమత్తం చేయాల్సి ఉంది.

### ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని

## విజయవంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయా చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించుకోవాలని సీవోను ఆదేశించారు. డిసెంబర్15 నుంచి జనవరి 21వరకు ఆడుదాం0 ఆంధ్రా క్రీడా పోటీలను ఎలాంటి చిన్న పొరపాట్లు జరుగకుండా నిర్వహించాలన్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను సోమవారం అందజేస్తామని సీఈవో రమణ తెలిపారు.

### రేషన్ వాహనాలపై

## భారత ప్రధాని మోడీ ఫోటోను వేయాలని వినతి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** రేషన్ వాహనాలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను వేయాలని బీజేవైఎం నాయకులు శనివారం తహశీల్దార్ హుసేన్‌సాబ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేవైఎం అధ్యక్షుడు బసవరాజు,బీజేపీ మండల అధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో ఆంధ్రా రాష్ట్రానికి ఆహార ధాన్యాలకు ప్రతి ఏటా 6 వేల కోట్లు వేచ్చిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 1.5 కోట్ల రేషన్‌కార్డులలో 60 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం సరుకులు అందజేస్తుందని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సరకులను అందించే వాహనాలు 9260 వరకు ఉన్నాయని డిసెంబర్ 2 తేదికల్లా వాహనాలపై భారత ప్రదాని మోడీ ఫోటోను వేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిదానంద,జక్కన్నచారి,మండల ప్రదాన కార్యాదర్శి మహేష్ ,వైస్ ప్రెసిడెంట్ జాంటీ వీరేష్, ఉపాధ్యక్షుడు ఉలిగన్న బెనకప్ప, రామాంజునరెడ్డి పాల్గొన్నారు.

## జెఏడి పథకాలకు జాయింట్ అకౌంట్ ఉత్తర్వులు రద్దు చేయాలి

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, విద్య, వసతి దీవెన పథకాలు తల్లి ఖాతాలో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కానీ ఇప్పుడు కొత్తగా విద్యార్థిని కూడ చేర్చి జాయింట్ అకౌంట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. వసతి దీవెన నెలకు రూ.20వేలు ఇస్తామని చెప్పి రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం రూ.16 వందల కోట్లు మిగిల్చికునే కార్యక్రమం చేయడం సిగ్గు చేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ అకౌంట్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ.1600కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇల కైలాసంలో కార్తీక శోభ...

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రంలో కార్తీక రద్దీ నెలకొంది.కార్తీకమాసాన్ని పురస్కరించుకుని మొదటి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వేలాదిగా తరలివచ్చారు.వేకువజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు స్వామి,అమ్మవార్ల దర్శనానికి బారులు తీరారు.భక్తుల రద్దీతో ఆలయ క్యూలైన్లన్నీ నిండిపోయాయి. భక్తుల శివనా మస్మరణతో ఆలయ ప్రాంగాణం మరింత ఆధ్యాతికతను సంతరించుకుంది.భక్తుల రద్దీతో ఆలయ పురవీధులన్ని కిటకిటలాడాయి.రద్దీ నేపథ్యంలో స్వామి,అమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం అధికారులు ముందస్తు ప్రణాళికను అమలు చే శారు.ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర దర్శన


కార్తీకదీపాలను వెలిగిస్తున్న భక్తులు

క్యూలైన్లు తెల్లవారుజాము నుంచే భక్తులతో నిండిపో యాయి. ఈ క్రమంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి రెండు మూడు గంటలపాటు సమయం పట్టింది. ఆలయాల్లో తెల్లవారు జామున 3గంటలకే ద్వారాలు తెరచి మంగ ళవాయి ద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజ, మహామంగళహారతి సేవలు నిర్వహించి తదుపరి 4.30 గంటల నుంచే స్వామిఅమ్మవార్ల దర్శనాలకు వీలు కల్పించారు.ప్రతి సోమవారం ఆలయ పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం,పుష్కరిణి హారతిని కన్నుల పండవగా నిర్వహించనున్నారు.

**ఆకాశ దీప కాంతులు :** కార్తీకమాసోత్సవాన్ని పురస్కరించుకుని సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆలయ ధ్వజస్తంభానికిపై భాగంలో దీనిని ఏర్పాటు చేశారు. ధ్వజస్తంభం వద్ద కార్తీక మాసం ముగింపు వరకు ఈ దీపాన్ని వెలిగిస్తారు. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంత పుణ్యం లభిస్తుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకూరతాయని ప్రతీతి.

**కార్తీక దీపారాధన :** కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని మొదటి శని వారం వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఆలయ గంగాధర మండపం వద్ద,ఆలయ ఉత్తర మాడవీధిలో కార్తీకదీపారాధన


భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు

చేసుకున్నారు.కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజాధికాలను చేపట్టారు.భక్తులు భక్తిశ్రద్ధలతో లక్షవత్తులు,వెయ్యి వత్తులు, శివలింగాకార దీపాలు,ఓం నమశివాయకారంలో దీపాలను వెలిగించి పూజలు నిర్వహించుకున్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు :** కార్తీక మాసోత్సవాల సందర్భంగా పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.కాగా ఈ కార్యక్రమాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీశైల దేవస్థానం,జాతీయ సాంస్కృతిక పరిశోధన,శిక్షణా సంస్థ ప్రాంతీయ కేంద్రం,బెంగళూరు వారి సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.ప్రఖ్యాత నాట్యకళాకారులు ఆర్. చంద్రశేఖర్ బృందం వారి కూచిపూడి నృత్యప్రదర్శన, ప్రఖ్యాత నాట్య కళాకారులు డా. గిరీష్ బృందం వారిచే భరతనాట్యం,శ్రీశైల దేవస్థానం ఏర్పాటు చేసిన రజనీ కాంత్ బృందం,హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన భక్తులను అలరించింది.

**అన్నప్రసాద వితరణ పథకానికి రూ.లక్ష విరాళం :** భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ పథకానికి చీరాలకు చెందిన రవికుమార్ రూ.1,01,116 విరాళంగా సమర్పించారు.ఈ సందర్భంగా దాతను దేవస్థానం పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డి శేష వస్త్రాం,ప్రసాదాలను అందజేసి సత్కరించారు.

**మల్లన్న భక్తులకు తప్పని వసతి కష్టాలు :** కార్తీకమాసం సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలివస్తుండటంతో భక్తులకు వసతి కష్టాలు తప్పడం లేదు. దేవస్థానం వసతి గృహాలు వివిధ కులాల సత్రాలో వసతి సౌకర్యం దొరక్క పలువురు భక్తులు ఇబ్బందులకు గురయ్యారు.కొందరు ముందస్తుగానే ఆన్లైన్లో బుకింగ్ చేసుకోవడంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పలేదు.ఆది, సోమవారాల్లో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంది.

### జీడీపీలో 2టీఎంసీల నీటిని

# నిల్వ చేయబోతున్నాం

(మొదటిపేజీ తరువాయి)







జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలాని సమూన్, నందికొట్కూరు ఎమ్మెలేయ తొగురు ఆర్థర్, నంద్యాల జేసీ రాహుల్‌కుమార్, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ నీటి సరఫరా అంశంపై చర్చ సందర్భంగా కోడుమూరు జడ్పీటీసీ కోడుమూరులో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించిన నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ గాజుల దిన్నె రిజర్వాయర్‌కు రోజూ 200క్యూసెక్కుల నీటిని తీసుకుంటున్నామని, ప్రాజెక్టులో 2టీఎంసీల నీటిని నిల్వ చేసి కోడుమూరు తాగునీటి అవసరాలు కూడా తీరుస్తామని మంత్రి పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద నిధులు పుష్కలంగా ఉన్నాయని, చేపట్టి పనులకు వెంటనే బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారిని, కాంట్రాక్టర్లను టెండర్లలో పాల్గొనేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో కాంట్రాక్టర్లు ముందుకు రాని పోంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి



కలెక్టర్లకు సూచించారు. కొన్ని నియమాల ప్రకారం మండలం ఒక యూనిట్గా ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటిస్తుంద న్నారు. వర్షపాత నమోదు, భూమిలో ఉండే తేమ తదితర 4,5 అంవాలను పరిగణలోకి తీసుకొని కరువు మండలాల ప్రకటన జరుగుతుందన్నారు. కరువు మండలాలుగా ప్రకటించలేదని ఆందోళన చెందవద్దని, రెండు జిల్లాల్లో మిగిలిన మండలాలను రెండవ జాబితాలో కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మంత్రి తెలిపారు. ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం వాటిని కరువు మండలాలుగా ప్రకటించే అవకాశం ఉందని మంత్రి వివరించారు. ఆళ్ళగడ్డ, ఆత్మకూరు ప్రాంతంలో ఇళ్ల మంజూరుకు సంబంధించి హాబిటేషన్‌లకు దూరంగా లేఅవుట్‌లు ఉన్నాయని, జడ్పీటీసీలు తెలిపిన అంశంపై మంత్రి స్పందిస్తూ తహసీల్దార్‌లతో కలిసి లేఅవుట్‌లైను పునఃపరిశీలించాలని మంత్రి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. వీటికి ప్రత్యామ్నయంగా స్థలాలను చూడాలని సూచించారు. కోడుమూరులో 1140 ఇళ్లు



మంజూరు అయ్యాయని, కానీ దూరంగా ఉండటంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేదని జడ్పీటీసీ మంత్రి దృష్టికి తీసుకరావడం తో ఈ అంశాన్ని వెంటనే పరిశీలించి వారం లోపు తనకు నివేదిక ఇవ్వాలని మంత్రి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీ స్థాయిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓను మంత్రి ఆదేశించారు. కర్నూలు ఉల్చాల రోడ్డుకు డబుల్ రోడ్డు ప్రతిపాదనలు పంపాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనుల కోసం పిలిచిన టెండర్ల పనులను స్థానిక ప్రజాప్రతినిధకుల తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ జిల్లా ఇప్పటి వరకు 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, అదే విధంగా కర్నూలు రూరల్, తుగ్గలి మండలాలను కూడా కరవు మండలాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో







ఉంచుకొని టెండర్లను ప్రక్రియను పూర్తి చసి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గుంగల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ హౌసింగ్‌లో ఎక్కువ శాతం మిస్ మ్యాచెస్ జరుగుతున్నాయని, వాటిని నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హౌసింగ్‌కు సంబంధించి కర్టైల్‌మెంట్ కింద పెట్టిన వారు ఇళ్లు కట్టుకుంటామని ముందుకు వస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. పలువురు జడ్పీటీసీ, ఎంపీపీలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. సమావేశ ప్రారంభంలో కల్లూరు జడ్పీటీసీ ఆళ్ళ ప్రభాకర్‌రెడ్డి ఇటీవల అకాల మరణం పొందిన సందర్భంగా జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఇతర ప్రజాప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. సమావేశం చివర్లో జిల్లా పరిషత్‌లో ఉన్న పురాతన భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి పర్యాటక శాఖకు లీజు ఇవ్వడం కోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బారెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమ్మెకు ఐద్వా సంపూర్ణ మద్దతు

**– అంగన్‌వాడీలకు సిఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**– ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి**

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీ కార్యకర్తలు గతి లేని స్థితిలో డిసెంబరు 8న సమ్మెకు పిలుపునిచ్చారని అంగన్‌వాడీలు చేపట్టే సమ్మెకు ఐద్వా సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి తెలిపారు. శనివారం నంద్యాలకు వచ్చిన ఆమె ఐద్వా కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మలతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో సాక్షాత్తు అసెంబ్లీలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ ఇంత వరకు వారి సమస్యలను నెరవేర్చకపోవడం శోచనీయమని అన్నారు. పెరుగుతున్న ధరల భారంతో వారి కుటుంబాల బడ్జెట్ తారుమారు అవుతుందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇచ్చిన వాగ్దానం మేరకు అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కృష్ణాజిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త అంగన్‌వాడీ కేంద్రంలో గుండెపోటుతో మృతి చెందడం అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న పని ఒత్తిడికి నిదర్శనం అన్నారు. అనేక రకాల యాప్‌లు పెట్టి రిపోర్టులు పంపించాలనే వేధింపులతో పిల్లల సంరక్షణ లక్ష్యం నెరవేరడం లేదని అన్నారు. పసి బిడ్డలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సరఫరా చేస్తున్న ఆహారం కల్తీమయం, పురుగులమయంగా మారుతుందని అన్నారు. పిల్లలు, తల్లుల పోషణ కోసం పోషక ఆహార నాణ్యతను రాష్ట్ర ఫుడ్ కమీషనర్ పట్టించుకోవడం లేదని అన్నారు. కొన్ని కేంద్రాల్లో సరఫరా పూర్తిగా చేయకుండా కొంత మంది లబ్ధిదారులకు సరఫరా చేసి స్టాక్ లేదని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న రమాదేవి

# అంగన్‌వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** అంగన్‌వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కె. సరస్వతి, వెంకటలక్ష్మి, ప్రాజెక్టు కార్యదర్శి రోజారమణిలు డిమాండ్ చేశారు. శనివారంనాడు బనగానపల్లె పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు వారి సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలను పంపిణీ చేయాలని ప్రమోషన్ వయస్సు 50సంవత్సరాలకు పెంచాలని సర్వీసులో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని భీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిసెంబర్ 8వ తేదీలోపు సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు డివిజన్ కార్యదర్శి జె.వి సుబ్బయ్య, అంగన్‌వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సభ్యులు రేణుకా, రమాదేవి, మల్లీశ్వరీ, సుజాత, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, పర్వీన్, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా



మాట్లాడుతున్న జిల్లా సహాయ కార్యాదర్శి అమానుల్లా

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** 2024 సంవత్సరంలో కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ఆధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై యువ నేత కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ మెదటి సంతకం చేస్తారని ఆ పార్టీ ఆలూరు నియోజికవర్గ జిల్లా సహాయ కార్యాదర్శి ఎం.అమానుల్లా స్పష్టం చేశారు. శనివారం ఈబీసీ కాలనిలో పార్టీ కార్యాకర్తలతో కలిసి మాట్లాడారు.ప్రత్యేక హోదా వస్తే ఆంధ్రా రాష్ట్రానికి ప్రాజేక్టులు, పరిశ్రమలు, నిరుద్యోలకు ఉదోగ్య అవకాశాలు, ఏన్నో అభివృద్ధి పనులు జరుగుతాయని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షుడు బాబురావుల ఆదేశాల మేరకు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. జరగనున్నా ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే 2024 ఎన్నికల్లో ఆంధ్రా రాష్ట్రంలో గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రేస్ పార్టీ గెలుస్తుందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫి,రైతు భరోసా, వితంతు, వృద్ధులకు రూ.4 వేల ఫించన్,ఏన్నో పథకాలను అందిస్తుందని తెలిపారు. రైతులు, నిరుదోగ్యులు కాంగ్రేస్ పార్టీ వైపు చూస్తున్నారని చెప్పారు. కావునా కాంగ్రేస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ప్రజల్ని కోరారు.ఈ కార్యాక్రమంలో నాయకులు, కార్యాకర్తలు పరసప్ప, పీరాసాబ్, కాజప్ప, సాయిబాబా, వీరన్న, సితప్ప, నరసప్ప, రామారావు, వందవాగలి మాబు, సయ్యాద్ ఫైజన్,ఆబుబ్కర్,ఖలీద్,ఖలీల్ పాల్గొన్నారు.

# మండల రైతు సంఘం నూతన కమిటి ఎన్నిక

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండల రైతు సంఘం నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నారు.ఆలూరు తాలూక రైతు సంఘం 10వ మహాసభలు ఆస్పరి మండలం రామతీర్థం దేవాలయంలో జరిగింది.కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యాదర్శి జగన్నాథం, లక్ష్మికాంతరెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం కమిటిని ఎన్నుకున్నట్లు మండల సిపిఐ కార్యాదర్శి పెద్దహ్యాట మారెప్ప తెలిపారు.మండల అధ్యక్షుడిగా సలాంసాబ్, ఉపాధ్యక్షుడిగా వెంకన్న, మండల కార్యాదర్శిగా కృష్ణయ్య, సహాయ కార్యాదర్శిగా నూర్‌బాషా, యూసుఫ్‌లను ఎన్నుకున్నారన్నారు.

# నిరసన వాల్‌పోస్టర్లు విడుదల



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కడమకుంట్ల గ్రామం లో శనివారం సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు రోళ్ళపాడు వెంకటేష్‌లు ఛలో వజజియవాడ నిరసన దీక్ష వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20, 21వతేదీల్లో విజయవాడలో నిరసన దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు హనుమంతు, పరశురాముడు, శ్రీనివాసులు, మస్తాన్ , కార్యకర్తలు పాల్గొన్నారు.



# పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూల్‌టౌన్, ఉద్యోగ నగర్‌లో నివాసం ఉంటున్న తూము వెంకటేశ్వర రెడ్డి ఈనెల 14న దూపాడు వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సమాచారం తెలుసుకున్న అతని కుమారుడు, కూతురు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మరణించారని ఉలిందకొండ ఎస్ఐ తెలిపారు. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బేతంచెర్లలో దొంగలు హల్‌చల్

**అంగళ్ల బజారులో 8 షాపులలో దొంగతనం**



షాపును పరిశీలిస్తున్న ఎస్ ఐ శివశంకర్ నాయక్

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచర్ల పట్టణంలోని అంగళ్ళ బజారులో శనివారం తెల్లవారుజామున 8 షాపులలో దొంగతనం చేయడంతో షాపు యజమానులు పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వివరాల మేరకు అంగళ్ళ బజారులోని గుండా అశ్వర్థ నారాయణ జనరల్ స్టోర్, చంద్రమౌళి, రమేష్ , కూరగాయల మహబూబ్, మెడికల్ షాప్ పుల్లయ్య, మణికంఠ జనరల్ స్టోర్, సంచుల భాష దుకాణంలలో, షట్టర్లు పగుల కొట్టి షాపులలో ఉన్న నగదును అపహరించుకుపోయినట్లు సమాచారం.వరుసగా ఉన్న షాపులలో ఒకేసారి దొంగతనం జరగడంతో ప్రణాళిక ప్రకారం దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుంది. షాపులలో తెల్లవారుజామున రెండు గంటల నుండి మూడు గంటల ప్రాంతంలో చోరీకి పాల్పడినట్లు సిసి ఫుటేజీల్లో రికార్డు కావడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఎస్ ఐ శివశంకర్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని షాపులను పరిశీలించి ,సిసి ఫుటేజీలను పరిశీలించారు. అయితే షాపుల యజమానులు పిర్యాదు చేయకపోవడం గమనార్హం.

# మైక్రోప్లానింగ్‌పై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో ఓంకార్‌యాదవ్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఓర్వకల్లు విద్యాశాఖ కార్యాలయంలో శనివారం మైక్రో ప్లానింగ్ 2024-25పై సమావేశం మండల విద్యాశాఖ అధికారి ఓంకార్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మైక్రో ప్లానింగ్‌లో భాగంగా ప్రతి పాఠశాల హెచ్‌ఎంలు స్కూల్ డెవలప్‌మెంట్ ప్లాన్ నందు పిల్లల వివరాలు, పాఠశాలల్లో ఉన్న భౌతిక వసతులు, ఉపాధ్యాయుల వివరాలు, ఉపాధ్యాయుల శిక్షణ వివరాల గురించి నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఆదినారాయణ, శారదమ్మ, విజయభాస్కర్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# కర్నూలు పార్లమెంటు కమిటీ ఉపాధ్యక్షునిగా చంద్రశేఖర్ నియామకం



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ప్రతినిది:** కర్నూలు పార్లమెంటు టీడీపీ కమిటీ ఉపాధ్యక్షునిగా కె.చంద్రశేఖర్ నియమితులయ్యారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ కర్నూలుపార్లమెంటు అధ్యక్షుడు బీటీనాయుడు నియామకపత్రాన్ని అందజేశారు. గతంలో చంద్రశేఖర్ కర్నూలు పార్లమెంటు కమిటీ మీడియా కో-ఆర్డినేటర్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నాగేంద్ర, పరమేష్, జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, రామాంజనేయులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# గుంతల రోడ్డ వద్ద టీడీపీ, జనసేన నేతల నిరసన

**కర్నూలు, మేజర్‌న్యూస్ప్రతినిధి:** తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సారధ్యంతో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమాన్ని కర్నూలులో శనివారం ఇరుపార్టీల నేతలు నిర్వహించారు. నగరంలోని 18వవార్డు పరిధిలోని జోహరాపురం నుంచి ఇందిరమ్మ కాలనీకి వెళ్లే ప్రాంతంలోని గుంతల రోడ్డు వద్ద నిరసన తెలిపారు. గుంతలో ఆగిన నీటిలో నాట్లు వేశారు. ఏపీ గుంతల రాష్ట్రంగా మారిపోయిందని నినాదాల చేశారు. ఈ ప్రభుత్వం అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఏ ఊరుకు వెళ్లినా గుంతల దారులే కనిపిస్తాయన్నారు. ఇలాంటి దారుల్లో ప్రజలు ప్రమాదాల బారిన పడతారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో డెవలప్‌మెంట్ ఉంటుందన్నారు. టీడీపీ, జనసేన ప్రభుత్వంలో ప్రజలకు మంచి పరిపాలన అందుతుందన్నారు. ప్రజల సమస్యలు తీరడంతోపాటు సంక్షేమం ఉంటుందన్నారు. ఇక కర్నూలులో టీజీ భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, జనసేన కర్నూలు బాధ్యులు హర్షద్, పవన్‌కుమార్, అనితశ్రీ, ఐటీ విభాగం చైర్మన్ లక్ష్మికాంతరెడ్డి, లీగల సెల్ చైర్మన్ శ్రీనివాసులు, కార్పొరేటర్ పరమేష్, వార్డు ఇన్‌చార్జిలు గున్నామార్క్, మోహన్, గణేష్, మహిళా నాయకురాలు చిట్టెమ్మ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న టీడీపీ, జనసేన నాయకులు

సూర్య

ఆదివారం | 19 నవంబర్ 2023

# ఆలూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్న ఓబులేసు

**సమస్యలతో స్వాగతం పలకనున్న మండల ప్రజలు**

**ఆలూరు పట్టణంలో వరుసగా పలు దుకాణాలలో దొంగతనాలు**

**రాత్రి వేల గస్తీలు నిర్వహించుటలో వైఫల్యం**

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండల ఎస్సైగా హెచ్.ఓబులేసు ను ఉన్నతాధికారులు నియమించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. గత కొన్ని నెలలుగా ఆలూరు ఎస్సైగా భాద్యతలు చేపట్టడానికి ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో నంద్యాల జిల్లా బ్రహ్మణకొట్కూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఓబులేసును ఆలూరు ఎస్సైగా నియమిస్తున్నట్లు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం సి.ఐగా వెంకటేశ్వర్లు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నా ఇటీవల ఆలూరు సర్కిల్ పరిధిలోకి దేవనకొండ పోలీస్ స్టేషన్‌ను చేర్చడంతో భాద్యతలు మరింత పెరిగాయి. ఒకవైపు మండల సమస్యలతో పాటు సర్కిల్ పరిధిలో ఆరు మండలాల సమస్యలను కూడా పరిష్కరించాల్సి రావడంతో పనిబారం ఎక్కువయినట్లు తెలుస్తుంది. ఆలూరు సర్కిల్ పరిధి దాదాపు వంద కిలోమీటర్ల విస్తరించడంతో ఇక్కడ పనిచేస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లకు పనిభారంతో పాటు వ్యయ ప్రయాసాలు అధిక మవుతాయనుటలో అతిసయోక్తి లేదు. అలాగే ఆలూరు మండల ఎస్సైగా గత కొన్ని నెలలుగా ఎవ్వరూ



దొంగతనం జరిగిన స్టూడియోను పరిశీలిస్తున్న పోలీసులు

రాకపోవడంతో పట్టణంలో ఆకతాయిల ఆగడాలకు అడ్డూ అదుపులేక పోయింది. గత రెండు నెలల క్రితం కొత్త బస్టాండు ఆవరణంలో కొన్ని కిరాణా దుఖానాలలో చోరీలు చేసి సిగరెట్లు,కొంతనగదును అపహరించారు. శుక్రవారం రాత్రి పట్టణంలో ప్రధాన రహదారిలో ఉన్న కొన్ని దుఖానాల తాళాలు పగలగొట్టి కొంత సొమ్మును అపహరించారు. చర్చికి సమీపంలో ఉన్న పోటో స్టూడియోలో నగదు 30వేలు, కెమెరా,కంప్యూటర్ హార్డ్ డిస్కలను అలాగే స్టేషన్‌కు కూతవేట దూరంలో ఉన్న భాస్కర్ దుఖాణంలో నగదు,సిగరెట్టు భాక్సులు,ఒక బైకును దొంగలించారు. ఇలా పట్టణంలో చిల్లర గ్యాంగ్ పలు దుఖానాల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా పోలీసులు ఇంతవరకు ఎవ్వరిని పట్టుకోలేక పోయారు. ఇటీవల కొంతమంది యువకులు డ్రగ్స్ కు బానిసలు అయ్యారని హైదరాబాద్‌నుండి డ్రగ్స్‌ను తీసుకువచ్చి ఇక్కడి యువకులకు అందిస్తున్నారని మత్తులో వారే ఇటువంటి అఘాయి



ఎస్ఐ ఓబులేసు

త్యాలకు పాల్పడుతున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా భాద్యతలు చేపట్టబోయే ఎస్సై ఓబులేసుకు సమస్యల మీద సమస్యలు స్వాగతం పలుకుతున్నాయ నుటకు ఇవే నిదర్శనం. మండలంలో మట్కా,పేకాట,అక్రమ మద్యం ఏరులై పారుతుంది. ఆలూరు స్టేషన్ ఎస్సై గా భాద్యతలు చేపట్టబోయే అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి సమాజాన్ని కాపాడాల్సిన భాద్యత ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. కొత్తగా భాద్యతలు చేపట్టబోయే ఎస్సై హెచ్.ఓబులేసు పట్టణంలో దొంగతనాలను నివారించి ఆకతాయిల ఆగడాలను అరికడతారని ప్రజలు ఆశిస్తున్నారు.

## నంద్యాలలో సోమెనీ సిరామిక్ కంపెనీ షోరూం ప్రారంభం



మాట్లాడుతున్న షోరూం ప్రతినిధులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ముంబాయి వంటి మహానగరంలోనే కాకుండా ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో విస్తరించిన సోమెనీ సిరామిక్ కంపెనీ షోరూంలు రాయలసీమలో తిరుపతి తరువాత నంద్యాల పట్టణంలోని రైతునగరం సమీపంలో ప్రారంభించడం జరిగింది. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిలు హాజరయ్యారు. షోరూం ప్రతినిధులు రమేష్‌రెడ్డి, నరసింహారెడ్డిలు మాట్లాడుతూ రూ.30 నుంచి మొదలుకొని రూ.300లు పైగా వివిధ రకాల డిజైన్‌లతో టైల్స్, మరెన్నో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## వచ్చే నెల 10న కార్తీక వనభోజనాలు



కరపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలులో కర్నూలు జిల్లా భగీరథ ఉప్పర సగర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యన్న తెలిపారు. ఈ మేరకు శనివారం వనభోజనానికి సంబంధించిన కరపత్రాన్ని సగర సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్తీక వన భోజనాన్ని వావిలాల స్కూల్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వనభోజనంలో మహిళలకు, చిన్నపిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్తీక వనభోజనానికి జిల్లాలోని సగర బంధువులంతా హాజరుకోవాలని ఆయన కోరారు.

## భారీగా తరలివెళ్లిన వైసీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ పట్టణంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు తుగ్గలి మండలం నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా డ్రమ్స్ వాయిద్యాలు మధ్య ర్యాలీగా పత్తికొండకు బయలుదేరారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు జగన్నాథరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, జిట్ట నగేష్‌యాదవ్, శభాష్‌పురం హనుమంతులు మాట్లాడుతూ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు పత్తికొండ తరలివెళ్లారన్నారు. బస్సు యాత్రకు జడ్పీటీసీ పులికొండనాయక్, ఎంపీపీ ఆదెమ్మ, వాల్మీకి డైరెక్టర్ గుంతదేవి, కో-ఆప్షన్ మెంబర్ చాంద్‌బాష, వైసీపీ నాయకులు రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాంపల్లి కొట్టాల వెంకటరాముడు, ఈశ్వర్‌ఔెడ్డి, అట్లా బసిరెడ్డి, రాంపురం గోవిందరాజులు, గుంత రఘు, బోడబండ హనుమంతు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తరలివెళ్తున్న వైసీపీ నాయకులు

## మాజీ ఎమ్మెల్యే భూమా ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ కార్యక్రమం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేదీ అనే కార్యక్రమాన్ని నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నిర్వహించారు. శనివారం టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా నంద్యాల నుంచి కానాలకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో అభివృద్ధి చేశామంటూ ప్రగ ల్భాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ఎక్కడా అభివృద్ధి చేశారో చెప్పాలని భూమా ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత



నిరసన తెలుపుతున్న టీడీపీ, జనసేన పార్టీ నాయకులు

అభివృద్ధిని ఆటకెక్కిస్తుందన్నారు. రోడ్లు తీవ్రమైన అధ్వాన స్థితికి మారి యమలోకానికి రహదారులుగా మారాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వంలో వేసిన రోడ్లు మాత్రమే ఉన్నాయని వైసీపీ వచ్చిన తర్వాత ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖలీల్ అహమ్మద్, గురునాధ్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగార్జున, మాబువలీ, జనసేన పార్టీ నాయకులు విశ్వనాధ్, సుధాకర్, సందీప్, రాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే దేశానికి సోపానం

**- డీఈవో రంగారెడ్డి**



మాట్లాడుతున్న డీఈవో రంగారెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** శారీరక శ్రమతో కూడినటువంటి ఆరోగ్యం దేశానికి సోపానం అవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్‌రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆదర్శ విద్యా సూంస్థ మైదానంలో 67వ రాష్ట్రస్థాయి రగ్బీ అండర్-14 బాలబాలిక పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రగ్బీ క్రీడా వైవిధయం గల క్రీడా అని, ఇది ఆలస్యంగా పరిచయం కావడం వల్ల చాలామందికి తెలియకపోవడం జరిగిందన్నారు. ఇటువంటి క్రీడలో విద్యార్థి సంపూర్ణ వికాసానికి అవసరమయ్యే అన్ని రకాల కృత్యాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మయ్య, రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, పరిశీలకులు గణేష్, ఆదర్శ విద్యాసంస్థల వ్యవస్థాపకులు తిమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, జిల్లా పీఈటీ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ సహాయ కార్యదర్శులు ఎండి.బాష, వ్యాయామ ఉపాధ్యాయులు అస్లాం, రాజశేఖర్, పద్మలత, రసూల్‌బీ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. 13జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు ముఖ్యఅతిధులకు కవాతు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు.

## ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గం

**- రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** రాబోయే తరాలకు సారావంతమైన నేలన అందించాలంటే ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గమని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్ వెల్లడించారు. శనివారం విజయవాడ సెర్ప్ ఆఫీస్ నుంచి గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో రైతు సాధికార సంస్థ సీఈవో రామారావు, శ్యాముల్‌ఆనంద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఆర్‌డీఏ ప్రాజెక్టుల డైరెక్టర్లు, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు స్థిరమైన, సుస్థిరమైన సహజీవ వనరుగా అందించడం మన బాధ్యత అని, నేల కలుషితం కాకుండా సహ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం నేలలో జీవశక్తిని పెంచాలంటే ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గమన్నారు. రసాయనాలతో వ్యవసాయం చేయడం వల్ల భవిష్యత్తు తరాల మనుగడ ప్రమాదం పడుతుందన్నారు. అంతేకాకుండా రసాయనాల వాడకం వల్ల వ్యవసాయంలో ఖర్చులు పెరిగి రైతుకు తీరని భారం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

పడుతుందన్నారు. ఈ పంటలను తినడం వల్ల మనుషులకు కూడా అనేక జబ్బులు వస్తున్నాయని, చిన్నపిల్లల్లో మెదడు పనిచేయడం లేదని, రోగ నిరోధక శక్తి నశించడం, తెలివితేటలు, జ్ఞాపకశక్తి, ఎదుగుదల లోపిస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం, చేయించడం అందరి బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, నేచురల్ ఫామింగ్ అసోసియేట్స్ మల్లికార్జున, జగదీష్, అరుణ, రైతులు రామాంజనేయులు, పద్మావతి, మానస పాల్గొన్నారు.

సూర్య



## నారా లోకేష్‌ను కలిసిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను శనివారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హైదరాబాదులో ఆయన నివాసంలో కలిశారు. నియోజకవర్గంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను లోకేష్ కు మాజీ మంత్రి వివరించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని టిడిపి- జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని నారా లోకేష్ సూచించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా భూమా అఖిలప్రియ కు ఆళ్లగడ్డ టీడీపీ టికెట్ ను నారా లోకేష్ ఖరారు చేసినట్టుగా ఆళ్లగడ్డ సోషల్ మీడియాలో వార్త హల్చల్ చేస్తుంది. ఇది నిజమా కాదా అన్నది తెలియాల్సి ఉంది.

## రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లే

### – పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



నిరసన తెలుపుతున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ఎక్కడ చూసినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్‌బాబు అన్నారు. టీడీపీ-జనసేన పార్టీ ఉమ్మడి సార్ధ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా శనివారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం కొంగనపాడు గ్రామ మెయిన్ రోడ్డుపై నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయన్నారు. దీంతో ప్రజల రవాణా భారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మాదేష్, ఉలిందకొండ ఇవి.రమణ, కాసాని మహేష్‌గౌడ్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్‌గౌడ్, కొంగనపాడు గ్రామ నాయకులు గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగయ్య, లక్ష్మన్న, దూపాడు లోకేష్, దొడ్డిపాడు బాష, బొల్లారం రమణారెడ్డి, జనసేన పార్టీ నాయకులు మంజునాథ, జగదీష్, రాకేష్, వలి, సలాం పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన కార్పొరేటర్



డిప్యూటీ సీఎంను సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషను శనివారం కల్లూరు 29వవార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి కలిశారు. డిప్యూటీ సీఎం పత్తికొండలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు వచ్చారు. నగర శివారులోని మిస్టర్ ఇడ్లీ హోటల్ వద్ద ఆయనను కలిసి పూలమాలతో సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.

## భారీ మెజార్టీతో టిడిపి గెలుపు

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా
- దినకరన్ ఆధ్వర్యంలో పండుగలా టిడిపిలో చేరికలు
- కరివేనలో టిడిపికి పూర్వవైభవం
- వైసిపికి రోజులు దగ్గర పడ్డాయ్



సమావేశంలో మాట్లాడుతున్న మాజి ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** జగన్ రాక్షస పాలనతో విసుగు చెందిన ప్రజలు చైతన్యవంతులై పార్టీని వీడి టిడిపిలోకి భారీగా చేరుతున్నారని, టిడిపి పార్టీకి పూర్వవైభవానికి శంఖరావం మోగిందని, ప్రజల ఆశీర్వాదంతో అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని శ్రీశైలం నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో వైసిపి యువజన విభాగం అధ్యక్షులు ఎస్ దినకరన్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుడ్డా ఖండువాలతో సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు. కరివేన గ్రామం చేరుకున్న బుడ్డా ముందుకు గాయత్రిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అక్కడి నుంచి సభా ప్రాంగణం వరకు భారీగా బాణాసంచ కాలుస్తు డ్రమ్స్ మధ్య అంగరంగ వైభవంగా స్వాగతించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ కనివేన గ్రామం టిడిపి అడ్డా అని దినకరన్ రాకతో కరివేనలో పార్టీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. వైసిపి అరాక పాలనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు తిరిగి చంద్రబాబును గెలిపించుకోవాలని సన్నద్దులయ్యారని అన్నారు. ఎవ్వరు ఎన్ని బెదిరింపులకు గురి చేసినా ప్రజలు వైసిపిని నమ్మె స్థితిలో లేరని, ప్రజలు టిడిపి అండగా ఉంటుందని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. వైసిపి రాక్షస పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, రానున్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, గోవిందరెడ్డి, సురేష్ రెడ్డి, కలిముల్లా, శివప్రసాద్ రెడ్డి, వేణు, కొప్పరవపు రవిప్రసాద్, మల్లేశ్వర రెడ్డి, నాగేంద్ర, శివశంకర్ శర్మ, రేడియం నూర్, షాబుద్దీన్, సతీష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధి కై

## గడపగడపకు మన ప్రభుత్వం నిధులు

### ఎమ్మెల్యే గంగుల నాని



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగనన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద నిధులను విరివిగా మంజూరు చేస్తున్నారని ఆర్లగడ్డ శాసనసభ్యులు గంగుల బేజేంద్రరెడ్డి తెలిపారు. శనివారం చాగలమర్రిలోని మండల పరిషత్ కార్యాలయంలో గొడిగినూరు, చిన్న వంగలి , మల్లె వేముల గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి కావడంతో అభివృద్ధి పనులు చేపట్టుటకు ఎమ్మెల్యే గంగుల నాని అధికారులతో, ప్రజా ప్రతినిధులతో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి అయిన ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, మురికి కాలువలు, త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ తో పాటు మౌలిక వసతులు కల్పించుటకు ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు. ఈ 20 లక్షల రూపాయలతో పాటు జాతీయ ఉపాధి హామీ పథకం కింద మరో 20 లక్షల రూపాయలు తెలిపారు అందుతాయని ఆయన తెలిపారు. ఏ గ్రామాలలో ఏ ఏ పనులు చేయాలో సంబంధిత అధికారులతో, సర్పంచులతో, ఎంపీటీసీలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 90 సచివాలయాలకు గాను 73 సచివాలయాలను 14 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో ఆయా సచివాలయాల పరిధిలోని అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులను ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించాలన్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు వీలైనటువంటి కృషి చేస్తున్నామన్నారు. నిరంతరము ప్రజా సంక్షేమం కోసమే పాటుపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వీరభద్రుడు, జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎంపీటీసీలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, ఎంపీడీవో మహబూబ్ దోలా , తహసిల్దార్ సుభద్రమ్మ, ఏఈలు కొండారెడ్డి , షాజహాన్ , జగ్గయ్య , షఫీవుల్లా, సర్పంచులు సంజీవ రాయుడు, దస్తగిరి రెడ్డి, మౌళి భాష, ఈదుల సరోజమ్మ, ఉపసర్పంచ్ లు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, సాగునీటి సంఘ అధ్యక్షుడు శేషు రమేష్ మండల కోఆప్షన్ సభ్యులు జిగి గారి ఇబ్రహీం, మాజీ జెడ్పిటిసి రామగురిగిరెడ్డి, సింగిల్ విండూ అధ్యక్షుడు దస్తగిరి, వైసిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, జ్యోతి రెడ్డి , పడావుల పెద్ద రాముడు, వెంకట్రామిరెడ్డి, బాబుల్ రెడ్డి, సంజీవ రాయుడు, స్వామి రెడ్డి, దస్తగిరి రెడ్డి వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను

## అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాం..!

- పేదల ఇళ్లను కూల్చడానికి ముందుంటారు
- వైడబ్ల్యుసిఎస్ మైదానంలో షాపులు ఎందుకు తొలగించరు
- తన అధికారాన్ని అధికార పార్టీకి తాకట్టు పెట్టిన మున్సిపల్ కమిషనర్
- మిలిటరీ కాలనీ భవనాలు కూల్చడానికి స్టే తీసుకొచ్చాం
- మాజీ ఎమ్మెల్యే బీవీ



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎంతో ముందు చూపుతో పద్మశ్రీ మాచాని సోమప్ప గొప్ప ఆలోచనలతో ఎమ్మిగనూరు అభివృద్ధి చెందిందని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను అన్యాక్రాంతాలు కాకుండా కాపాడుతామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఎన్నడలేని భూ వివాదాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. పట్టణ ప్రజలతో పాటు యువతకు కోసం వైడబ్ల్యుసిఎస్ గ్రౌండ్ దాదాపు 6.9 ఎకరాల భూమిని ఉపయోగపడేలా ఏర్పాటు చేస్తే అందులో అనవసరంగా దుకాణాలను ఏర్పాటుచేయడం సిగ్గుచేటు అన్నారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర అత్యున్నత నాయస్థానం కూడా తమ న్యాయమైన అభ్యర్థనను విని 3 నెలల్లోగా గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించాలని పేరొన్నదని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి దీనిపై వివరణ కోరి షెడ్లను తొలగించాలి అని అడిగితే జాప్యం చేసి మిలిటరీ కాలనిలో దాదాపు 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న స్థిర గృహాలను రోడ్డు వైండనింగ్ పేరుతో జేసిబిలతో కూల్చడానికి సిద్ధంగా ఉంటారని మడ్డిపడ్డారు. మున్సిపల్ కమీషనర్ కు పేదలంటే, వారి ఆస్తులంటే అంతా చులకనా వారిపై కోపం ఎందుకని ప్రశ్నించారు. అక్కడ చూపుతున్న ఉత్సాహని వైట్ డబ్ల్యూ సి ఎస్ మైదానంలో దుకాణాలు ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. కమిషనర్ తమ అధికారాన్ని వైసీపీ నాయకులకు తాకట్టు పెట్టి తాను ఒక మున్సిపల్ కమిషనర్ అనే విషయాన్ని మరిచారన్నారు. ఎమ్మిగనూరు మున్సిపాలిటీ చెత్త పన్ను వసూళ్లలో రాష్ట్రంలోని ఐదు స్థానంలో ఉందన్నారు. అలాగే చేనేతల కోసం ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ పార్క్ భూములు కూడా అన్యాక్రాంతులు కాకుండా న్యాయస్థానం ద్వారా స్టే తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల మంచి కోసం మున్సిపల్ కమిషనర్ పనిచేయాలని ఆయన సూచించారు. దీని వెనక ఎవరున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఉపయోగపడే భూములను ఆస్తులు అన్యాక్రాంతులు కాకుండా కాపాడుతామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు దయసాగర్, రంగస్వామి గౌడ్, చేనేత మల్లి, సుందర్ రాజు, తురేగల్ నజీర్ అహమ్మద్, కటారి రాజేంద్ర, కల్లీముల్లా, కొండయ్య చౌదరి, గుల్లా సలాం, దాదా, జయన్న, మధుబాబు, నరసింహ దామా, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్ల దుస్థిపై టీడీపీ-జన్‌సేన నిరసన

అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై టీడీపీ – జనసేన ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని ఎంబీ చర్చి వద్ద అద్వానంగా మారిన రోడ్డుపై బైటాయించి టీడీపీ ఇంచార్జి జయనాగేశ్వర రెడ్డి, జనసేన ఇంచార్జి రేఖగౌడ్ల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గుంతలనైనా పూడ్చలేని చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురురాజా దేశాయ్, నాగరాజు గౌడ్, ఈరన్న గౌడ్, చిన్న రాముడు, నజీర్, పార్లపల్లి మల్లికార్జున తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం | 19 నవంబర్ 2023

# అభివృద్ధి అంటే తెలియని ముఖ్యమంత్రి జగన్



నిరసన కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి అంటే ఏమిటో తెలియని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని టీడీపీ, జనసేన పార్టీల నాయకులు అన్నారు. నందికొట్కూరు పట్టణంలో ప్రస్తుత ప్రభుత్వంలో రోడ్ల దుస్థితిపై టీడీపీ, జనసేన పార్టీలు శనివారం ఉమ్మడిగా నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు సిసి రోడ్లు గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేవని అన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. అభివృద్ధి అంటే ఇసుక దందా చేయడం కాదని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని విమర్శించారు. రాష్ట్రంలో పలు చోట్ల రోడ్లు అధ్వానంగా ఉన్నాయని రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు జయసూర్య, రవికుమార్, జాకీర్, ముర్తుజావలీ, షకీల్ అహమ్మద్, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీబి రోగులకు పౌష్టికాహారం

## – పవర్‌గ్రిడ్ సంస్థ ప్రత్యేక న్యూట్రిషన్ కిట్లు


కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ః** పట్టణం లోని పీహెచ్‌సి ఆసుపత్రి నందు టీబి రోగులకు పవర్‌గ్రిడ్ సంస్థ న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. వెలుగోడు మండలంలోని వేల్పనూరు, మోత్కూరు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న 35మందికి కిట్లను అందజేసినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. వీరు గత కొంతకాలంగా చికిత్స తీసుకుంటున్నారని వీరికి పవర్‌గ్రిడ్ సంస్థ ప్రత్యేక కిట్లను అందజేయడంతో వీరికి ఇస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమం ద్వారా వీరికి అందజేసినట్లు తెలిపారు. డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ అక్రమ్‌అలి, డాక్టర్ సులోచన, టీబి సూపర్‌వైజర్ రాజు, హెల్త్ సూపర్‌వైజర్ మధుసూదన రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆటల పోటీలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ 56వ గ్రంధాలయ వారోత్సవాలలో బాగంగా విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించినట్లు ఆలూరు మండలం మొలగవల్లి గ్రంథాలయ అధికారి విజయభాస్కర్ తెలిపారు. శనివారం మొలగవల్లి గ్రామంలో జడ్పి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు కోకో,కబడ్డి తదితర క్రీడలను ఏర్పాటు చేశారు.గెలుపొందిన విద్యార్థులకు ఈనెల20వ తేది ముగింపు వారోత్సవాలలో బహుమతులు అందిస్తామని గ్రంథాలయ అధికారి తెలిపారు.అలాగే ఆలూరు పట్టణంలో లైబ్రేరియన్ వెంకటే శ్వర్లు విద్యార్థులకు సట్టణంలో పలు పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞానాలను అందిస్తాయని ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సందర్శించి పలు పుస్తకాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు.కార్యక్రమంలో పిఈటిలు మధుసూధన్ నాయుడు, యోగాగురువు నాగరాజు,సరోజ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి

# రూ.10 వేలు ఆర్థిక సహాయం

**చిప్పగిరి,మేజర్‌న్యూస్ః** చిప్పగిరి పట్టణానికి చెందిన గురు నారాయణ అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న చిప్పగిరి జడ్పిటిసి ఉమ్మడి కర్నూలు జిల్లా పంచాయతి రాజ్ వింగ్ జోనల్ అధ్యక్షులు విరుపాక్షి వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు నారాయణ గ్రామంలో మంచి వ్యక్తిత్వం గత వ్యక్తి అని అటువంటి వారు అకస్మికంగా మరణించడం భాధాకమరని అన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.


నగదును అందిస్తున్న విరుపాక్షి

# కార్యాలయాల చుట్టు తిరుగుతున్న సమస్యలకు పరిష్కారం నిల్

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్, రెవిన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్న పరిష్కారం కావడం లేదని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ కో–ఆర్డినేషన్ మెంబరు దీలిప్ డోకా పేర్కొన్నారు. శనివారం మండల స్థాయి సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా దీలిప్ డోకా మాట్లాడుతూ, గతంలో 2,100లు చెల్లించిన డిడి తమ వద్ద ఉన్న ఇంతవరకు ఇంటి పట్టా మంజూరు కాకపోవడం విచారకరమన్నారు. పట్టణంలో లబ్దిదారులకు పట్టాల పంపిణీపై అవకతవకలు ఉన్నాయన్నారు. టీడ్కో ఇళ్లకు విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్న సొంత ఇంటిలోకి చేరుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప మాట్లాడుతూ, సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, పట్టణ కార్యదర్శి సాయినాథ్, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, ఐఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు జయరాం, మద్దిలేటి, మాణిక్యరాజు, నిస్సార్ అహ్మద్, రామాంజి, నాగేష్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేషన్ మెంబర్

# ఘనంగా కీ.శే.వైకుంఠం శ్రీరాముల దంపతుల వర్ధంతి వేడుకలు


దివంగత వైకుంఠం శ్రీరాములు దంపతులకు నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు..

**చిప్పగిరి,మేజర్ న్యూస్ :** తెదేపా సీనియర్ నాయకులు,మాజీ కెడిసిసి చైర్మన్ దివంగత వైకుంఠం శ్రీరాములు, శకుంతలమ్మ ల వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన చిప్పగిరిలో ఘనంగా జరిగాయి.శనివారం వైకుంఠం కుటుంబ సభ్యులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున, కూతురు వర్ధంతి వేడుకల్లో పాల్గొని తల్లిదండ్రులు కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠం శ్రీరాములు తెదేపా పార్టీ అభివృద్ధి కి ఎనలేని కృషి చేశారని పార్టీ భాద్యులుగా పనిచేశారని పేదలకు సొసైటీలో రుణాలు అందించారన్నారు.ఆలూరు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేలు గెలుపొందడంలో కీలక పాత్ర వహించారని ఆయన మరణాంతరం ఆలూరులో టిడిపి జెండా ఎగుర్లేదన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు భీమప్ప చౌదరి, ఎర్రిస్వామి,సిద్ధప్ప, రామాంజనేయులు,రామప్ప,జహీర్,మల్లి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోటీతత్వం అవసరం

**గడివేముల, మేజర్‌న్యూస్ః** గడివేముల గ్రంథాలయం శాఖయందు శనివారం 56వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా గడివేముల గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు జడ్‌పీహెచ్‌ఎస్ స్కూలు నందు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఎనిమిదో తరగతి, తొమ్మిదో తరగతి మరియు పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు 66మంది పాల్గొనడం జరిగింది. ఈ విద్యార్థిని, విద్యార్థులకు భారతదేశ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, స్వాతంత్ర్య ఉద్యమంపై మరియు సమాజంపై గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నెలకొన్న ప్రతిభను వెలికి తీసేందుకే విద్యార్థులకు ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ బహుతులను ముగింపు కార్యక్రమంలో బహుమతులను ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ పోటీ పరీక్షలు జడ్‌పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఇంచార్జి హెచ్‌ఎం మస్తాన్, హైస్కూల్ టీచర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలకు ఆయా స్కూల్ టీచర్లు పాల్గొనడం జరిగింది.


–విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## మున్సిపల్ ప్రభుత్వ పాఠశాల స్వీపర్లకు

# పెండింగ్ జీతాలు ఇవ్వాలి

**ఆదోని, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు పెండింగ్ జీతాలను ఇవ్వాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పిఎస్ గోపాల్‌లు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ స్వీపర్లుగా 15సంవత్సరాల నుండి పని చేస్తున్న వారికి కనీస వేతనం ఇవ్వకుండా నెలకు కేవలం రూ.4వేలు ఇస్తూ, ప్రభుత్వం వెట్టిచాకిరి చేసుకుంటుందని, ఇది కూడ మూడు, నాలుగు నెలలొక్కసారి ఇవ్వడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరికొంతమందికి ఆర్డర్ ఫారాలు కూడ ఇవ్వలేదన్నారు. స్కూలు స్వీపర్లకు నేరుగా అకౌంట్లలో జమ చేయకుండా, హెడ్మాస్టర్ల ఖాతాల్లో జమ చేయడం వలన హెడ్మాస్టర్లు ఇచ్చినప్పుడు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా మన్సిపల్ కమీషనర్ నెల నెల జీతాలను ఇవ్వాలని, జి.ఓ ప్రకారం కనీస వేతనం రూ.26వేలకు పెంచాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా వైపీ ఈరమ్మ, కార్యదర్శిగా విజయలక్ష్మీ, కోశాధికారిగా రాజేశ్వరి మరికొంతమంది సభ్యులను ఎన్నుకున్నారు.

## ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని

# మోడీ ప్రభుత్వం తీసుకువస్తుంది

- సనాతన ధర్మం పేరిట మహిళలను వంటింటి కుందేలుగా మారుస్తోంది
- మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు డా. శాంతి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఆర్ఎస్ఎస్ భావజలాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువస్తుందని, సనాతన ధర్మం పేరిట మహిళలను వంటింటి కుందేలుగా మారుస్తోందని మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు డా.శాంతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు నంద్యాలలో జరుగుతున్నాయి. మహాసభలలో భాగంగా రెండవ రోజు కొండపల్లి కోటేశ్వరమ్మ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ముందుగా సీనియర్ జాతీయ నాయకురాలు డా.సంజీవమ జెండా ఆవిష్కరణ చేయగా మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు నక్కీ బాలమ్మ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో డా.శాంతి మాట్లాడుతూ ఇటీవల మణిపూర్‌లో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు జాతి సిగ్గుపడిందనారు. బాలికల పెళ్లి వయస్సును కేంద్ర ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాలకు పెంచిందని, 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలనే అరికట్టలేకపోతున్నామన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను పార్లమెంట్‌లో చట్టం చేయడం మంచిదేనని, కానీ వాటిని 2024 ఎన్నికల్లో ప్రవేశపెట్టలేకపోవడం మోడీ ఎన్నికల వ్యూహమే అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మీ, దుర్గాభవాని, జాతీయ నాయకురాలు అక్కినేని వనజ, అరుణ, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ విమల, సంధ్యా కుమారి, యామిని, సిపిఐ రాష్ట్ర సహ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మహిళా సమాఖ్య నాయకులు విమల, బషీరున్నిసా, సుగుణమ్మ, రాణి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, కర్నూలు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీను, చెన్నయ్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డా.శాంతి


జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

# టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం...

## పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ శ్యాంబాబు..



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శాంబాబు అన్నారు శనివారం మండల పరిధిలోని గుంటుపల్లి? మంగంపల్లి?మదార్ పురం గ్రామాలలో బాబు శివ రెడ్డి భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పాంప్లెట్ ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత కొళాయిలు, ఆర్టీసీ బస్సులలో చార్జీలు లేకుండా ప్రయాణించ వచ్చని అదేవిధంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం తోపాటు ఇంట్లో ఇద్దరూ గాని, ముగ్గురు గాని పిల్లలు చదువుకుంటున్నారో వారి ఖాతాల్లో అంతమందికి 20వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. కావున 2024 స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కేఈ. శ్యాంబాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ టిడిపి నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు, వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు టి .బలరాం గౌడ్, ఈదుల వెంకట్రాముడు, మంగంపల్లి శ్రీనివాసులు, రామచంద్ర నాయుడు, ఎం. బజారు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు కీ.శే. వైకుంఠం శ్రీరాములు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో మచ్చలేని నాయకుడు కీ.శే.వైకుంఠం శ్రీరాములు అని టిడిపి పార్టీకి వారు చేసిన సేవలు ఎనలేనివని తెదేపా సీనియర్ నాయకురాలు వాణిజ్యవేత్త వైకుంఠం జ్యోతి మాజీ ఇంచార్జి వైకుంఠం శివప్రసాద్ లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరిలో వైకుంఠం శ్రీరాములు,శకుంతలమ్మ దంపతుల స్మారక చిహ్నాలకు వారు నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసి కెడిసిసి చైర్మన్ గా రైతుల అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు.కార్యక్రమంలో ప్రకాష్,గోవిందు కార్యకర్తలు పాల్గొన్నారు.



కీ.శే.వైకుంఠం శ్రీరాముల దంపతులకు నివాళులు అర్పిస్తున్న వాణిజ్యవేత్త వైకుంఠం జ్యోతి,ప్రసాద్ లు

# పంట నమోదు రసీదులు పొందండి...



**హాలహర్వి, మేజర్ న్యూస్...** హాలహర్వి మండలంలోని రైతులు పంట నమోదు రసీదులు రైతు భరోసా కేంద్రాల్లో పొందాలని ఆలూరు వ్యవసాయ శాఖ డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీమతి సునీత తెలిపారు. శనివారం హాలహర్వి లో వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఖరీఫ్ 2023 సంబంధించిన పంట నమోదుకు సంబంధించిన ఫిజికల్ అక్నాలజిమెంట్ రసీదులు ఇవ్వడం జరుగుతుంది. కావున మండలంలోని రైతులకు తెలియజేయడమేమనగా ఆయా రైతు భరోసా కేంద్రంలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి పంట నమోదు సంబంధించిన రిసిప్ట్ తీసుకోవాలని ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో హాలహర్వి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించడం జరిగింది.కావున ఎవరైతే పంట నమోదు చేసుకున్న రైతులు రైతు భరోసా కేంద్రం వెళ్లి ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఇస్తే నివేదికలకు తయారుచేసి ప్రభుత్వం వారికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. సమయము కొద్దిగానే ఉంది కాబట్టి ఈనెల 22వ తారీఖున కర్నూల్ కలెక్టరేట్ కు పంపించడానికి ముందు రైతులు అఅధికారులు కు అందించాలని కోరారు.

# సృజనాత్మక శక్తిని వైజ్ఞానిక ప్రదర్శనలు పెంచుతాయి

- దిశ డిఎస్పీ మారుతీ రావు
- ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** చదువంటే పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, మార్కులే కాదు, సామాజిక పరిస్థితులు, పర్యావరణ స్పృహ, సాంకేతిక నైపుణ్యం, కళా దృష్టి, మానవీయ విలువలు వంటివితెలియాలి. అప్పుడే వారికి వికాసం సాధ్యమవుతుంది.సరిగ్గా ఇదే దిశలో సాగుతున్నారు ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు శనివారం పట్టణంలోని పద్మావతి నగర్ లో గల ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో విద్యా వైజ్ఞానిక సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల దిశ డిఎస్పీ మారుతీ రావు హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక సదస్సును ఏర్పాటు చేయడం వలన బాల్య దశ నుండే విద్యార్థులలో విజ్ఞానం పెరుగుతుందని వారు సమాజంలో భావితరాలకు శాస్త్రవేత్తలుగా తయారవుతారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రతి అంశము ఎంతో ఆసక్తికరంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జి కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంచి వారి ఆలోచనలకు సానపెట్టి నూతన ఆవిష్కరణలు చేసే దిశగా విద్యార్థులను వైజ్ఞానిక విధానంలో ప్రోత్సహించి ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారితో ఇలాంటి ప్రయోగాలను చేయించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఏవో ఎస్ఎం భాషా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** విజ్ఞానాన్ని పెంపొదించుకునేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రంథాల అధికారి హరికృష్ణ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలతోపాటు చిత్రలేఖ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు హసీనా బేగం, విజయ లలిత, శారదా దేవి, ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు



ఆటల పోటిల్లో పాల్గొన్న విద్యార్థులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** చాగలమర్రి పట్టణంలోని మల్లెవేముల బస్టాండు సమీపంలో గల శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు గ్రంథాలయ అధికారి రామచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా శు క్రవారం స్థానిక భారతి విద్యా మందిరం ప్రధాన పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి తెలిపారు.కార్యక్రమం లో సిబ్బంది లాలయ్య,విద్యార్థుల పాల్గొన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** 56 వ గ్రంథాలయ వారోత్సవాలు 5వ రోజు శనివారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నంద్యాల లోని పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు.టెక్కె మున్సిపల్ హై స్కూల్ వేదికగా విద్యార్థినీ విద్యార్థులను చిత్రలేఖన, వ్యాసరచన మరియు వకృత్వ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పరీక్ష పరిశీలకులుగా ఉపాధ్యాయులు కె. నాగశేషలు, విజయభాస్కర్ రెడ్డి మరియు ప్రసాద్ లు వ్యవహరించారు. ఆదివారంఇందిరాగాంధీ జయంతి మరియు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా కవి సమ్మేళనం ను నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 20వ తేది ప్రముఖుల చేత బహుమతుల ప్రధాన సభ స్థానిక పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం లో నిర్వహిస్తామని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో మూడవ స్థానం లో కర్నూలు జట్టు

**కర్నూల్ జిల్లా జట్టు కు ప్రాతినిధ్యం వహించిన ఎస్ డి ఆర్ స్కూల్ విద్యార్థి హర్షిత.**

**విద్యార్థిహర్షిత ను అభినందించిన ఎస్ డి ఆర్ స్కూల్ చైర్మెన్ కొండా రెడ్డి,ప్రిన్సిపాల్ విజయ శేఖర్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** 67వ అండర్ 14 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలు మదనపల్లి అంగళ్ళు లో ఈనెల 9 వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన పోటీలలో ఎస్ డి ఆర్ స్కూల్ క్రీడాకారిణి హర్షిత కర్నూలు జిల్లా బాస్కెట్బాల్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిందని ఎస్ డి ఆర్ స్కూల్ చైర్మెన్ కొండా రెడ్డి,ప్రిన్సిపాల్ విజయ శేఖర్. తెలిపారు. ఈ పోటీలలో కర్నూలు జిల్లాను మూడవ స్థానంలో నిలుపుటలో తమ స్కూల్ విద్యార్థిని హర్షిత ముఖ్యపాత్ర పోషించిందని ప్రిన్సిపల్ విజయ్ శేఖర్ తెలియజేశారు పాఠశాల చైర్మన్ శనివారపు కొండారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువు తో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బాస్కెట్బాల్ క్రీడలో మూడవ స్థానం సాధించిన కే హర్షిత ను అభినందించారు . జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు హర్షితని క్రీడలలో ప్రోత్సహిస్తున్న తల్లి తండ్రులను అభినందించారు. ఈ విజయానికి కారణమైన బాస్కెట్బాల్ కోచ్ ముక్క మల్ల నవీన్ కుమార్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్ ముక్క మల్ల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు

**పాములపాడు,మేజర్ న్యూస్:** 56 వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులను చిత్రలేఖన, వ్యాసరచన మరియు వకృత్వ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం వెంకట సుబ్బమ్మ, తెలుగు టీచర్ శ్రీనివాసులు, ద్రాక్షాయిని భాయ్, శారదా మనోరంజని మరియు హై స్కూల్ లైబ్రేరియన్ రంగారెడ్డి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో ఘనంగా ఝాన్సీలక్ష్మీభాయి జయంతి



మాట్లాడుతున్న విజయభారతి


స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో శనివారం ఝాన్సీలక్ష్మీభాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని సత్యనారాయణస్వామి, వినాయకఘాట్, దేవనగర్ మీదుగా పెద్దమార్కెట్ వద్ద ఉన్న వాసవి మహిళా కళాశాల వరకు 250మంది మహిళలు పెద్ద ఎత్తున స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. వాసవి కళాశాలలోని సమావేశ మందిరంలో సభా కార్యక్రమం జ్యోతి ప్రజ్వనలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర సేవికా సమితి అఖిల భారతీయ సంప్కర టోలీ సదస్యులు విజయభారతి హాజరై మాట్లాడారరు. భారత స్వతంత్ర చరిత్రలో మన దేశానికి దోచుకోవాలని చూసిన రవి అస్తమించని సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరవనిత ఝాన్సీలక్ష్మీభాయి అన్నారు. కేంద్ర బాలసంస్కార కేంద్రం ప్రముఖ్ సుశ్రీకిశోరీతాయి మాట్లాడుతూ స్త్రీశక్తి స్వరూపిణి అని నిర్మాణామైనా.. వినాశనమైన చేగల స్త్రీ నేడు శక్తి నశించి అబలగా మారి అనేక రకాలైన అఘాయితాలకు గురవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వాసవి మహిళా కళాశాల కరస్పాండెంట్ శశికళ, రాష్ట్ర మాతృశక్తి సంయోజిక గౌరీ, రాష్ట్ర దుర్గావాహిని సంయోజకి రేఖారాణి, మాతృశక్తి కన్వీనర్ జంపాల రాధిక, దుర్గావాహిని కన్వీనర్ ఈపూరి లక్ష్మి, నగర మాతృశక్తి సంయోజిక మాళిగి పావని, నగర దుర్గా వాహిని కన్వీనర్ సింధూర శ్రీవాణి, రామాలయ ప్రఖండ మాతృశక్తి కన్వీనర్ రాధాదేవి, దుర్గా వాహిని కన్వీనర్ సాయిలత, అభయాంజనేయస్వామి ప్రఖండ దుర్గా వాహిని కన్వీనర్ అశ్విని, లక్ష్మి, బజరంగ్‌దళ్ కార్యకర్తలు, కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ పాల్గొన్నారు.

# బీజేపీ పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బైరెడ్డి నవీన్‌రెడ్డి



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ పాణ్యం నియోజకవర్గం ఇన్‌చార్జిగా బైరెడ్డి నవీన్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలోని నియోజవర్గాల కన్వీనర్లను నియమిస్తూ ఆమె శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో నంద్యాల పార్లమెంటు పరిధిలోని పాణ్యం నియోజకవర్గ కన్వీనర్‌గా బైరెడ్డి నవీన్‌కు అవకాశం దక్కింది. గతంలో కర్నూలు జిల్లా కార్యదర్శిగా నవీన్‌రెడ్డి పనిచేశారు.

బైరెడ్డి నవీన్‌ను అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### రాబోయే ఆరు నెలల్లో

# ప్రజల జీవితాల్లో మార్పు : మాజీ ఎమ్మెల్యే బీసీ


బీసీకి స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** రాబోయే ఆరు నెలల్లో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండల పరిధిలోని అప్పలాపురం గ్రామంలో ఆయన పర్యటించారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సదర్భంగా వారు మాట్లా డుతూ అసమర్ధ సైకో సి.ఎం పాలనలో అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్ ఆకలి కేకలు పెడుతుందని నాలుగున్నరేళ్లను 5కోట్ల ప్రజలు అడుక్కుతినె స్థాయి దిగజార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని అన్నారు. 122 సంవత్సరాలలో ఏనాడు లేనంతగా కరువు కోరల్లో రాష్ట్రం చిక్కుకొని విలవిల్లాడుతుంటే ముఖ్యమంత్రి కనపడటం లేదని అన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా క్షామం తాండవిస్తుందని సాగునీరు ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎస్.ఆర్.బి.సీ కెనాల్ నుంచి రైతులకు ప్రతి సంవత్సరం నీరందిందని ఇప్పుడు రైతులు నీరు లేక తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. 2024లో టీడీపీ జనసేన పార్టీలు కలిసి సైకో పాలనను అంతం పలికి ప్రజా ప్రభుత్వాన్ని అందించడం ఖాయమని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించినా సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి 1లక్షా22వేలు అందుతాయని ఆయన తెలిపారు. గతంలో అప్పలాపురం విఠలాపురం గ్రామ పంచాయితీలో 2014 నుంచి 2019 వరకు జరిగిన అభివృద్ధి లో 110లక్షలతో సీసీ రోడ్లు 6లక్షలతో ఆర్.డబ్ల్యు.ఎస్ వర్క్ 175 లక్షలతో అప్పలాపురం నుంచి విఠలాపురం వరకు బీటీ రోడ్డు 6లక్షలు విలువైన రైతు పనిముట్లు పంపిణీ 140లక్షలతో నీరు చెట్టు క్రింద అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె టీడీపీ పరిశీలకులు బాజి చౌదరి, జనసేన నాయకులు పత్తి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి గోశాలకు రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగర శివారులోని గాయత్రి గోశాలకు అమెరికాకు చెందిన ప్రసన్నలక్ష్మి రూ.లక్ష విరాళం అందించారు. కర్నూలు నగరంలోని మౌర్య ఇన్‌లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ చేతుల మీదుగా గాయత్రిగోసేవ సమతి అధ్యక్షుడు జగదీష్‌గుప్తాకు అందజేశారు. గాయత్రి గోశాల నిర్వహణ కోసం విరాళం ప్రకటించినందుకు టీజీ భరత్ ప్రసన్నలక్ష్మిని అభినందంచారు. నార్త్ అమెరికా ఇండియన్ వాసవి అసోసియేషన్ తరపున కూడా గాయత్రి గోశాలకు సహకరం అందిస్తామని ఈ సందర్భంగా ఆమె టీజీ భరత్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు లక్ష్మయ్య, శేషఫణి, నరేంద్ర పాల్గొన్నారు.

## మల్లన్న సేవలో శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద ఏఈఓ ఐఎన్వి మోహన్,అధికారులు,అర్చక స్వాములు ఆయనకు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## ఫిర్యాదులపై రహదారి స్థల పరిశీలన

### మళ్లీ వేముల రస్తా పొలాలకు

### నష్టం జరగకుండా చూడాలని శీర్షికకు ఆర్డీఓ శ్రీనివాసులు స్పందన


పరిశీలిస్తున్న ఆర్‌డిఓ శ్రీనివాస్

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** కడప జిల్లా ప్రొద్దుటూరు నుంచి చాగలమర్రి హైవేకు అనుసంధానం చేసే నేషనల్ హైవే 440 రహదారిలో భూములు కోల్పోతున్న స్థలాన్ని నంద్యాల ఆర్‌డిఓ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ 440 రహదారి నిర్మాణంలో భాగంగా 252/3 సర్వే నెంబర్‌లో 4 రైతులకు సంబంధించిన 59 సెంట్లు భూమిని కోల్పోతున్నారన్నారు.ఈ రహదారి నిర్మాణంలో తమ విలువైన భూములు కోల్పోతున్నామంటూ సంబంధిత రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పరిశీలించడం జరిగిందన్నారు. ఎన్‌హెచ్ ఉన్నతాధికారులతో కలిసి మరోసారి పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రా రెడ్డి,మండల సర్వేయర్ మద్దిలేటి,విఆర్‌ఓ వెంకటరామిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను

## వెంటనే చెల్లించాలి: అప్తా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని అప్తా అధ్యక్షుడు గణపతిరావు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రావు కోరారు. గత కొంకాలంగా ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పీఎఫ్, ఏపీజీఎల్‌ఐసీ, మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించేలా ముఖ్యమంత్రి ఆదేశించాలని వారు కోరారు. గత ఫిబ్రవరి నెల నుంచి నేటి వరకు రావాల్సిన పీఎఫ్ పార్ట్‌ఫైనల్, సరెండర్ లీవ్ బిల్లులు, ఇతర బిల్లులు చెల్లించలేదని, రిటైర్‌మెంట్ అయిన వారికి కూడా రావాల్సిన బకాయిలు ఇంకా చెల్లించలేదన్నారు.

# మహానందిలో పుష్కరిణిని ప్రారంభించిన ఎమ్మెల్యే

### - మినీ కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన


మహానంది క్షేత్రంలో పుష్కరిణిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


కళ్యాణ మండపానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో పునరుద్ధరణ పనులను పూర్తి చేసిన పుష్కరిణిని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. దేవాదాయ శాఖ నిధులతో పూర్తి చేసిన కోనేటిని భక్తులు స్నానాలు ఆచరించేందుకు పుష్కరిణిని అందుబాటులోకి తీసుకొచ్చారు. శనివారం వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ వేదమంత్రాలతో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డితో పాటు నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర గ్రీనరీ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ నాగభూపాల్‌రెడ్డిలతో పాటు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గంగాదేవికి ప్రత్యేక హారతులు ఇచ్చి పుష్కరిణిని ప్రారంభించారు. ఈ కార్తీక మాసం నుంచి భక్తులు ఈ పుష్కరిణిలో స్నానాలు ఆచరించేందుకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే దేవాలయ రెగ్యులర్ ఉద్యోగులు తమకు వచ్చిన పిఆర్సీ డబ్బులతో నిర్మించిన దలచిన మినీ కళ్యాణ మండపానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత టోల్‌గేట్ వెనుక భాగంలో స్థలం నిర్ధారణ చేసి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహి ంచారు. త్వరలోనే పనులు ప్రారంభించి కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానంది క్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదకర వాతావరణంలో భక్తులకు ప్రశాంతతను ఇచ్చి ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ సొంత నిధులతో చేస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. దాతల సహకారంతో క్షేత్రంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు బాలవెంకట్‌రెడ్డి, భూమా సుబ్బరామయ్య, ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, ఏఈఓ మధు, ఏఈ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.